https://teluguislam.net



# ఇతరత్రా విషయాలు

## 168వ అంశం :

ఏదయినా సదుద్దేశ్యంతో ప్రయాణం చేస్తూ మరణించినవాడికి స్వర్గం ప్రాప్తిస్తుంది.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ عَمْرٍو رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : مَاتَ رَجُلٌ بِالْمَدِيْنَةِ مِمَّنْ وُلِدَ بِهَا فَصَلّٰى عَلَيْهِ رَسُوْلُ اللّٰهِ ﷺ ثُمَّ قَالَ : (( يَا لَيْتَهُ مَاتَ بِغَيْرِ مَوْلِدِهِ )) قَالُوْا : وَلِمَ ذَاكَ يَا رَسُوْلَ اللّٰهِ ﷺ ؟ قَالَ : (( إِنَّ الرَّجُلَ إِذَا مَاتَ بِغَيْرِ مَوْلِدِهِ قِيْسَ لَهُ مِنْ مَوْلِدِهِ إِلٰى مُنْقَطَعِ أَثَرِهِ ، فِي الْجَنَّةِ )) رَوَاهُ النَّسَائِيُّ

(حسن)

అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం: మదీనాలో పుట్టిన ఒకతను మదీనాలోనే చనిపోయాడు. దైవప్రవక్త (సల్లం) అతని జనాజా నమాజ్ చేయించిన తర్వాత "ఇతను (మదీనాలో కాకుండా) వేరేచోట మరణిస్తే బాగుండు" అని అన్నారు. అది విని అనుచరులు "ఎందుకు దైవప్రవక్తా?" అని అడిగారు. అందుకాయన "మనిషి తను జన్మించిన స్థలంలో కాకుండా వేరేచోట మరణిస్తే అతనికి తన జన్మస్థలం నుంచి మరణ స్థలం వరకు స్వర్గంలో చోటు ఇవ్వబడుతుంది." అని చెప్పారు.

(నసాయి-హసన్)[1]

## 169వ అంశం :

విశ్వాసి మరణం స్వయంగా తన పాలిట ముక్తిదాయకమవుతుంది. అదే పాపాత్ముని మరణంతో దేవుని సృష్టిరాశి చివరికి జంతువులు, రాళ్లు, చెట్లు కూడా ముక్తి పొందుతాయి.

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ مُرَّ عَلَيْهِ بِجَنَازَةٍ قَالَ (( مُسْتَرِيْحٌ وَ مُسْتَرَاحٌ مِنْهُ )) قَالُوْا : يَا رَسُوْلَ اللّٰهِ ﷺ مَا الْمُسْتَرِيْحُ وَ الْمُسْتَرَاحُ مِنْهُ ؟ قَالَ : (( الْعَبْدُ الْمُؤْمِنُ يَسْتَرِيْحُ مِنْ نَصَبِ الدُّنْيَا وَ أَذَاهَا إِلٰى رَحْمَةِ اللّٰهِ عَزَّوَجَلَّ وَالْعَبْدُ الْفَاجِرُ يَسْتَرِيْحُ مِنْهُ الْعِبَادُ وَ الْبِلَادُ وَ الشَّجَرُ وَالدَّوَابُّ . )) رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ అబూఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ముందు నుంచి ఒక జనాజా వెళ్ళింది. అప్పుడు ఆయన 'ఇతను సుఖం అనుభవిస్తున్నాడు లేక ఇంకొకరిని సుఖపెడ్తున్నాడు" అన్నారు. అది విని అనుచరులు "సుఖం అనుభవిస్తున్నాడు.

---

1) కితాబుల్ జనాయెజ్ బాబుల్ మౌతి బిగైరి మౌలిదిహీ (2/1728)

https://teluguislam.net



సుఖపెట్టున్నాడు అంటే ఏమిటి" అని అడిగారు. అందుకాయన "విశ్వాసి అయిన మనిషి మరణానంతరం ప్రాపంచిక కష్టాలు బాధల నుంచి విముక్తి పొంది దైవకారుణ్యంలో సుఖం అనుభవిస్తాడు. అదే పాపాత్ముడు మరణిస్తే ప్రజలు, నగరాలు, చెట్లు, జంతువులు అందరూ సుఖం అనుభవిస్తారు" అని చెప్పారు. (బుఖారీ)[1]

## 170వ అంశం :

మనిషి దగ్గర వీలునామా రాయదగిన వస్తువేదయినా ఉంటే అతను వీలునామా రాసి తన దగ్గర ఉంచుకోవాలి.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا : اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ ((مَا حَقُّ امْرِئٍ مُسْلِمٍ لَهُ شَيْءٌ يُوْصِيْ فِيْهِ يَبِيْتُ لَيْلَتَيْنِ اِلَّا وَ وَصِيَّتُهُ مَكْتُوْبَةٌ عِنْدَهُ )) مُتَّفَقٌ عَلَيْهِ

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఏ ముస్లిం దగ్గరయినా వీలునామా రాయదగిన వస్తువేదయినా ఉంటే అతను అది రాయకుండా రెండు రాత్రులు కూడా గడపరాదు. (బుఖారీ-ముస్లిం)[2]

## 171వ అంశం :

వృద్ధాప్యంలో ఆయుష్షు మీద ఆశ్రం పెరుగుతుంది.

عَنْ اَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ ((يَهْرَمُ ابْنُ آدَمَ وَ يَشَبُّ مِنْهُ اثْنَتَانِ الْحِرْصُ عَلَى الْعُمُرِ وَ الْحِرْصُ عَلَى الْمَالِ )) رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ అసన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: రెండు విషయాలు యవ్వనానికి చేరుకుంటూ ఉంటాయి. 1) జీవితం మీద ఆశ 2) ధనవ్యామోహం. (తిర్మిజీ-సహీహ్)[3]

## 172వ అంశం :

మరణానికి ముందు మంచి పనులు చేసే భాగ్యం కలగటం దైవానుగ్రహం

عَنْ اَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ النَّبِيَّ ﷺ قَالَ ((اِذَا اَرَادَ اللّٰهُ بِعَبْدٍ خَيْرًا اِسْتَعْمَلَهُ)) قِيْلَ كَيْفَ يَسْتَعْمِلُهُ؟ قَالَ ((يُوَفِّقُهُ لِعَمَلٍ صَالِحٍ قَبْلَ الْمَوْتِ )) رَوَاهُ الْحَاكِمُ (حسن)

---

1) కితాబుర్రిఖాఖ్, బాబు సక్రాతుల్ మౌతి.
2) జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం 1194వ హదీసు.
1) కితాబుజ్జుహద్ బాబు మాజాఅ ఫీ ఖల్‌బిష్షైఖ్....

https://teluguislam.net



హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "అల్లాహ్ ఏ దాసునికయినా మంచి చేయాలని కోరుకుంటే అతని చేత పని చేయించుకుంటాడు" అని చెప్పారు. "ఏం పని చేయించుకుంటాడు?" అని అడగ్గా "మరణానికి ముందు ఆ దాసునికి మంచి పనులు చేసే భాగ్యాన్ని ప్రసాదిస్తాడు" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). (హాకిమ్ - హసన్)[1]

## 173వ అంశం :

విశ్వాసికి ఉపద్రవాల కంటే మరణం మేలు!

عَنْ مَحْمُوْدِ بْنِ لَبِيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ النَّبِيَّ ﷺ قَالَ ((اِثْنَتَانِ يَكْرَهُهُمَا ابْنُ آدَمَ يَكْرَهُ الْمَوْتَ وَ الْمَوْتُ خَيْرٌ لِلْمُؤْمِنِ مِنَ الْفِتْنَةِ وَ يَكْرَهُ قِلَّةَ الْمَالِ وَ قِلَّةُ الْمَالِ اَقَلُّ لِلْحِسَابِ)) رَوَاهُ اَحْمَدُ

హజ్రత్ మహ్మూద్ బిన్ లబీద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఆదం పుత్రుడు (మనిషి) రెండు విషయాలను అసహ్యించుకుంటాడు. ఒకటి చావు. నిజానికి విశ్వాసిపాలిట చావు ఉపద్రవాల కంటే మేలైనది. రెండోది. మనిషి సంపద తగ్గుదలను అసహ్యించుకుంటాడు. నిజానికి సంపదలో తగ్గుదల దైవానికి చూపించే లెక్కలో తగ్గుదల కనుక అది మంచిదే! (అహ్మద్)[2]

## 174వ అంశం :

మరణానంతరం కేవలం మనిషి ఆచరణలు మాత్రమే అతనికి తోడ్పడతాయి.

عَنْ اَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ ((يَتْبَعُ الْمَيِّتَ ثَلَاثَةٌ فَيَرْجِعُ اثْنَانِ وَ يَبْقٰى وَاحِدٌ يَتْبَعُهُ اَهْلُهُ وَ مَالُهُ وَ عَمَلُهُ فَيَرْجِعُ اَهْلُهُ وَ مَالُهُ وَ يَبْقٰى عَمَلُهُ)) مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుని వెంట మూడు వస్తువులు వెళ్తాయి. వాటిలో రెండు వస్తువులు తిరిగి వస్తాయి. ఒకటి మాత్రమే అతని వెంట ఉంటుంది. మృతుని కుటుంబీకులు, సంపద, కర్మలు- ఈ మూడూ వెంట వెళ్తాయి. కుటుంబీకులు, సంపద తిరిగొస్తారు. తను చేసుకున్న కర్మలు మాత్రం వెంట ఉంటాయి. (బుఖారీ - ముస్లిం)[3]

---

1) ముహ్యుద్దీన్ దీబ్‌గారి అత్తర్ గీబ్ వత్తర్‌హీబ్, నాల్గో భాగం 4919వ హదీసు.
2) అల్‌బానిగారి మిష్కాతుల్ మసాబీహ్ మూడోసంపుటి 5251 వ హదీసు.
3) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం 2086వ హదీసు.

https://teluguislam.net



## 175వ అంశం :

మనిషి మరణించినప్పుడు దైవదూతలు అడిగే ప్రశ్న "ఇతను (పరలోకానికి) ఏం పంపించుకున్నాడు?"

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ یَبْلُغُ بِهٖ قَالَ اِذَا مَاتَ الْمَیِّتُ قَالَتِ الْمَلٰئِكَةُ مَا قَدَّمَ؟

وَقَالَ بَنُوْ آدَمَ مَاخَلَّفَ ؟ رَوَاهُ الْبَیْهَقِیُّ

అబూహురైరా (రజి) ఈ హదీసును దైవప్రవక్త (సల్లం) నుంచి ఉల్లేఖించారు: మనిషి చనిపోయినప్పుడు దైవదూతలు "ఇతను పరలోకానికి ఏం పంపించుకున్నాడు?" అని అడుగుతారు. మరోవైపు (ప్రపంచంలో) ప్రజలేమో "ఇతను ఏం వదలి వెళ్తున్నాడు?" అని చూస్తారు. (బైహఖీ)[1]

## 176 వ అంశం :

మరణబాధ విశ్వాసి పాపాలకు పరిహారం అవుతుంది.

عَنْ عَائِشَةَ رَضِیَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ ((لَا یُصِیْبُ الْمُؤْمِنَ شَوْكَةً

فَمَا فَوْقَهَا اِلَّا رَفَعَهُ اللّٰهُ بِهَا دَرَجَةً وَحَطَّ عَنْهُ بِهَا خَطِیْئَةً)) رَوَاهُ التِّرْمِذِیُّ (صحیح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: విశ్వాసికి ముల్లు గుచ్చుకున్నప్పుడు లేక అంతకన్నా తక్కువ బాధ కలిగినప్పుడు అల్లాహ్ అతని ఒక అంతస్తును పెంచుతాడు. ఒక పాపాన్ని క్షమిస్తాడు.

(తిర్మిజీ - సహీహ్)[2]

عَنْ اَبِیْ سَعِیْدِ نِ الْخُدْرِیِّ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ ((مَامِنْ شَیْءٍ

یُصِیْبُ الْمُؤْمِنَ مِنْ نَصَبٍ وَ لَا حَزَنٍ وَلَا وَصَبٍ حَتّٰی الْهَمُّ یُهِمُّهٗ اِلَّا یُكَفِّرُ اللّٰهُ بِهٖ عَنْهُ سَیِّاٰتِهٖ))

رَوَاهُ التِّرْمِذِیُّ. (حسن)

హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసికి ఏదయినా కష్టం,దుఃఖం, బాధ కలిగినప్పుడు ఆఖరికి అతన్ని ఏదయినా ఆలోచన పీడించినా దాని కారణంగా అల్లాహ్ విశ్వాసి పాపాలను తుడిచివేస్తాడు. (తిర్మిజీ -హసన్)[3]

---

1) కితాబుల్ మలాహిమ్ బాబున్ ఫీ తదాయిల్ ఉమమి అలల్ ఇస్లామ్ (3/3610)
2) అబ్వాబుల్ జనాయెజ్ బాబు మాజాఅఫీ సవాబిల్ మర్జి (1/771)
3) అబ్వాబుల్ జనాయెజ్ బాబు సవాబిల్ మర్జి (2/774)

https://teluguislam.net



عَنْ اَبِىْ اُمَامَةَ الْبَاهِلِىِّ رَضِىَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِىِّ ﷺ قَالَ (( مَا مِنْ عَبْدٍ يُصْرَعُ صَرْعَةً مِنْ مَرَضٍ اِلَّا بَعَثَهُ اللّٰهُ مِنْهَا طَاهِرًا )) رَوَاهُ الطَّبَرَانِىُّ فِى الْكَبِيْرِ . (حسن)

హజ్రత్ అబూ ఉమామా బాహిలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఏ మనిషినయినా వ్యాధి దారుణంగా కృంగదీస్తే అల్లాహ్ ఆ వ్యాధి మూలంగా అతన్ని పాపాల నుంచి శుద్ధం చేసి (ప్రపంచం నుంచి) లేపుకుంటాడు.

(తబ్రానీ - హసన్)[1]

## 177వ అంశం :

చావు విశ్వాసికి కానుక లాంటిది!

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَمْرٍو رَضِىَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِىِّ ﷺ قَالَ (( تُحْفَةُ الْمُؤْمِنِ اَلْمَوْتُ )) رَوَاهُ الطَّبَرَانِىُّ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు. మరణం విశ్వాసి పాలిట (దైవ) కానుక. (తబ్రానీ)[2]

గమనిక :- మరణించిన తర్వాత విశ్వాసి అయిన మనిషి ప్రాపంచిక కష్టాలు, బాధల నుంచి విముక్తి పొందుతాడు. అక్కణ్ణుంచి తన పరలోక శాశ్వత అనుగ్రహాల పరంపర మొదలవుతుంది. అందుకని మరణం విశ్వాసిపాలిట కానుక అని చెప్పబడింది.

1) అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5038వ హదీసు.
2) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5123వ హదీసు.